# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేది : 24 మే, 2022.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– సిపిఐ(యం) రాష్ట్ర కార్యాలయం తరపున**

**విషయం : నల్లబెల్లం పేరుతో రైతులు, కార్మికులు, వ్యాపారులపై వేదింపులు ఆపాలని కోరుతూ...**

**అయ్యా!**

అనకాపల్లి జిల్లాలో ఉన్న అనకాపల్లి బెల్లం మార్కెట్ భారతదేశంలోనే రెండవ అతి పెద్ద మార్కెట్ అన్న విషయం మీకు తెలుసు. రైతులు పండించిన బెల్లాన్ని తమ సమీప రోడ్లుపైన మరియు బెల్లం మార్కెట్‌కి తీసుకొచ్చి విక్రయాలు చేస్తున్నారు. పది సంవత్సరాల క్రితం రోజుకి 80వేల బెల్లం దిమ్మలు అమ్మేవారు. గత సంవత్సరం 20 లక్షల దిమ్మలు అమ్మకాలు జరిగితే నేడు 18లక్షలకు పడిపోయింది. నేడు రోజుకి 1000 దిమ్మలు మాత్రమే విక్రయాలు జరుగుతున్నాయి. అనకాపల్లి ప్రాంతంలో 55శాతం వరకు నల్లబెల్లాన్ని తయారు చేస్తున్నారు. నల్లబెల్లం ధర కూడా తక్కువగా వుంటుంది. దీనితో వినియోగం ఎక్కువగా వుంటుంది. ఈ బెల్లాన్ని ఒడిస్సా, మహరాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు ఎగుమతులు చేస్తున్నారు. మీ పాదయాత్ర సందర్భంగా నల్లబెల్లంపై ఎలాంటి ఆంక్షలు వుండవని వాగ్దానం చేశారు. నేడు దానికి భిన్నంగా అధికార యంత్రాంగం వ్యవహరిస్తోంది. నల్లబెల్లంతో సారా తయారు అవుతుందని రైతులు, కార్మికులు, వ్యాపారులపై ఎక్స్‌సైజ్ అధికారులు దాడులు చేస్తున్నారు. దీనితో వారందరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు కార్యక్రమంలో రైతులు బెల్లం దిమ్మలతో తమ నిరసనలు తెలియజేస్తున్నా పట్టించుకోవడంలేదు.

అనకాపల్లి జిల్లా పరిధిలో 4 షుగర్ ఫ్యాక్టరీలు వుంటే నేడు మూడు ఫ్యాక్టరీలు పూర్తిగా మూతపడ్డాయి. చెరకు పండించిన రైతులు ప్రభుత్వం చెరుకు కొనుగోలు చేయకపోవడంతో రైతులు గత్యంతరం లేక బెల్లం క్రషర్స్ ద్వారా బెల్లాన్ని తయారు చేసుకుంటున్నారు. ఇప్పుడు ఆ బెల్లానికి గిట్టుబాటు ధరలేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే చర్యలకు దిగడం ఏమాత్రం శ్రేయస్కరం కాదు. తయారు చేసిన బెల్లాన్ని బయట అమ్ముతుంటే నల్లబెల్లం పేరుతో ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. నాటు సారాను పట్టుకోవడానికి అనేక మార్గాలు వున్నాయి. గ్రామాల్లో ఉన్న సచివాలయాలు, వాలంటీర్లను ఉపయోగించుకుంటే నాటుసారా వ్యాపారాన్ని కట్టిడిచేయవచ్చు. కాని ప్రభుత్వం బెల్లం తయారు చేసే వాళ్ళపై కక్షపూరితంగా వ్యవహరించడం న్యాయం కాదు. 2002లో నల్లబెల్లం సమస్య ముందుకొచ్చినప్పుడు ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం నల్లబెల్లాన్ని మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేసింది. అదే ప్రయత్నం మీ ప్రభుత్వం కూడా నిర్వహిస్తే సమస్య జఠిలంకాకుండా పరిష్కరించవచ్చు.

కావున తమరు జోక్యం చేసుకొని ఈ సమస్యను వెంటనే పర్కిష్కరించి రైతులను, కార్మికులను, వ్యాపారులను ఆదుకోవాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి